GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
ఆదివారం 2-11-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# మద్యం మత్తులో ముగ్గురు మహిళలపై కత్తితో దాడి

**అత్త, పిన్నిలకు తీవ్ర గాయాలు**



**ఖమ్మం,(క్రైమ్ మిర్రర్):** భద్రాచలంలోని సుందరయ్యనగర్ లో శనివారం ఓ వ్యక్తి మద్యం మత్తులో ముగ్గురు మహిళలపై కత్తితో దాడి చేసిన సంఘటన ఇది. భార్య జాస్మిన్ తో మద్యం మత్తులో ఉన్న భర్త ఖాసీం ఆమెతో ఘర్షణపడి కత్తితో దాడికి ప్రయత్నించారు. ఈ క్రమంలో అడ్డుగా వచ్చిన అత్త హమీద, పిన్ని ఫాతిమాలపై సైతం విచక్షణారహితంగా కత్తితో పొడుస్తుండటంతో గమనించిన స్థానికులు వచ్చి అడ్డుకున్నారు. అనంతరం తీవ్ర గాయాలపాలైన భార్య, అత్త, పిన్నిలను ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు స్థానికులు తరలించి చికిత్స అందిస్తున్నారు. మద్యం మత్తులో ఉన్న ఖాసీంను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు.

# సాంకేతికత వినియోగంతో అవినీతి నియంత్రణ

- విజిలెన్స్‌సంస్థ పనితీరును మెరుగుపరిచే సాధనం కావాలి
- ఎన్ఎండీసీ సీఎండీ శ్రీ అమితాభ్ ముఖర్జీ
- నిర్ణయాలు పారదర్శకంగా ఉంటే విజిలెన్స్ అవసరం ఉండదు
- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇన్కమ్ ట్యాక్స్ ఇన్వెస్టిగేషన్ ప్రిన్సిపల్ డైరెక్టర్ శ్రీ రాజ్ గోపాల్ శర్మ
- సింగరేణి విశ్రాంత డైరెక్టర్ (పర్సనల్) డా.జి.ఎస్.జి. అయ్యంగార్
- సింగరేణి విజిలెన్స్ వారోత్సవాల్లో ప్రముఖుల సందేశాలు
- ఎన్ఎండీసీ సహకారంతో గ్లోబల్ మైనింగ్ లోకి ప్రవేశానికి సంసిద్ధం : సీఎండీ శ్రీ ఎన్.బలరామ్



# మియాపూర్‌లో హైడ్రా కూల్చివేతలు!

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నగరంలోని మియాపూర్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేతకు హైడ్రా సిద్ధమైంది. స్థానికంగా సర్వే నెంబర్ మార్చి అక్రమ నిర్మాణం జరిపినట్లు అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు హైడ్రా అధికారులు రంగంలోకి అక్కడికి చేరుకున్నారు. ఘటనా స్థలంలో భారీగా పోలీసులు మోహరించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. మియాపూర్‌లో సర్వే నెంబర్ 100లో భారీగా అక్రమ నిర్మాణాలు జరిగాయి. సర్వే నెంబర్ మార్చి.. హెచ్ఎండీఏ ఫెన్సింగ్ తొలగించిన నిర్మాణదారులు అక్కడ అ?క్రమంగా నిర్మాణాలను చేపట్టారు. ప్రభుత్వ భూమి సర్వే నంబరు 100లో అక్రమంగా 307, 308తో దొంగ రికార్డులు సృష్టించారు. ఈ క్రమంలో స్థానికులు.. హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో, రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు.. అక్రమ నిర్మాణాలను గుర్తించి కూల్చివేతలకు సిద్ధమయ్యారు. స్థానికంగా ఎలాంటి అవాంఛనీయ ఘటన చోటుచేసుకుండా అక్కడ పోలీసులు భారీగా మోహరించారు.



# సాంకేతికత వినియోగంతో అవినీతి నియంత్రణ

**ఖమ్మం,(క్రైమ్ మిర్రర్):** ఏ సంస్థలోనైనా సరే విజిలెన్స్ శాఖ అన్నది సంస్థ పనితీరును, ఉద్యోగుల సమర్థతను మెరుగుపరిచే సాధనంగా ఉండాలని ఎన్ఎండీసీ సీఎండీ శ్రీ అమితాభ్ ముఖర్జీ అన్నారు. సింగరేణి భవన్ లో శనివారం సాయంత్రం జరిగిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఎవరూ లేని సమయంలో కూడా, ఎవరిపట్ల నైనా సరే పక్షపాత రహితంగా సేవలు అందించే వ్యక్తుల వల్లే సంస్థల పని సంస్కృతి మెరుగుపడుతుందని, అలాంటి సమగ్రత కలిగిన వారు పెద్ద సంఖ్యలో ఉంటే జాతి నిర్మాణం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. అదే సమయంలో సమయం, పరిస్థితి, ఫలితాలను అంచనా వేసి కొన్ని సందర్భాల్లో విచక్షణతో సత్వర నిర్ణయాలు తీసుకునే నాయకత్వాలు కూడా ప్రభుత్వ రంగ సంస్థలకు అవసరమన్నారు. నిబంధనల కన్నా నైతిక విలువలు గొప్పవని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ అధ్యక్షోపన్యాసం చేస్తూ సింగరేణి బహుముఖ విస్తరణ ప్రాజెక్టులపై వివరించారు. అలాగే అంతర్జాతీయ రంగంలోకి అడుగు పెట్టాలన్న లక్ష్యంతో సాగుతున్న సింగరేణి.. ఎన్ఎండీసీ భవిష్యత్ ప్రాజెక్టుల్లోనూ భాగస్వామిగా ఉండటానికి సంసిద్ధంగా ఉందని తెలిపారు. దీనిపై ఎన్ఎండీసీ సీఎండీ శ్రీ అమితాభ్ ముఖర్జీ స్పందిస్తూ.. రానున్న రోజుల్లో బొగ్గు రంగంలో సింగరేణి సహకారాన్ని తాము తీసుకోవడానికి, అలాగే ఇతర మైనింగ్ రంగంలో సింగరేణిని భాగస్వామిగా చేసుకోవడంపై సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామన్నారు. పర్యావరణ పరిరక్షణలో సింగరేణి పాత్రను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. శనివారం ఉదయం జరిగిన విజిలెన్స్ అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఇన్ కమ్ ట్యాక్స్ ఇన్వెస్టిగేషన్ వింగ్ ప్రిన్సిపల్ డైరెక్టర్ శ్రీ రాజ్ గోపాల్ శర్మ మాట్లాడుతూ... ప్రభుత్వ కార్యకలాపాలలో తగిన నిర్ణయాలను సమయానికి తీసుకోవడం అవసరమని, నిర్ణయాలు తీసుకునే ముందు సంబంధిత వర్గాల అభిప్రాయాలను తెలుసుకోవడం కూడా అంతే ముఖ్యం అని అన్నారు. నిర్ణయాలు పారదర్శకంగా ఉంటే అవినీతి లేదా అక్రమాలకు అవకాశం ఉండదని, దాంతో పౌరులకు మేలు జరుగుతుందని తెలిపారు. విధానపరమైన నిర్ణయాలు సక్రమంగా తీసుకుంటే విజిలెన్స్ అవసరమే ఉండదని స్పష్టం చేశారు. ప్రతి ఉద్యోగి తన అభిప్రాయాన్ని స్వేచ్ఛగా, నిస్సందేహంగా వ్యక్తం చేయాలని ఆయన




పిలుపునిచ్చారు. ఏదైనా అంశంపై వివరణ కోరితే దాన్ని ప్రతికూలంగా కాకుండా వృత్తిపరమైన దృష్టితో స్వీకరించాలని సూచించారు. “తప్పులు జరగడం మానవ సహజం ు కానీ అవి ఉద్దేశపూర్వకమా లేదా అనుకోకుండా జరిగాయా అన్నది సమీక్షించి నిర్ణయించాలి,” అని పేర్కొన్నారు. టీమ్ సభ్యులతో కలిసి పనిచేయడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని శ్రీ రాజ్ గోపాల్ శర్మ పేర్కొన్నారు. అలాగే మధ్యాహ్నం జరిగిన కార్యక్రమంలో త్రిపుర రాష్ట్ర మాజీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సింగరేణి మాజీ డైరెక్టర్(పర్సనల్) శ్రీ జి.ఎస్.జి.అయ్యంగార్ మాట్లాడుతూ.. సంస్థ అవసరాలకు కొనుగోలు చేసే ప్రతీ వస్తువు విషయంలో పారదర్శక పద్ధతిని అవలంబిస్తే అవినీతిని కట్టడి చేయొచ్చున్నారు. ఈ ప్రొక్యూర్మెంట్ ను ప్రతీ సంస్థలోనూ కచ్చితంగా అమలు చేయాలన్నారు. అలాగే తన వృత్తి జీవితంలో ఎదురైన పలు సవాళ్లను, వాటిపై తాను స్పందించి పరిష్కరించిన వివరాలను కూలంకశంగా వివరించారు.

కార్యక్రమానికి సింగరేణి సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ అధ్యక్షత వహించారు. సంస్థ డైరెక్టర్లు శ్రీ ఎల్వీ సూర్యనారాయణ, శ్రీ కె వెంకటేశ్వర్లు, శ్రీ గౌతమ్ పొట్రు, శ్రీ తిరుమల రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్ మెంట్ మరియు చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ శ్రీ బి వెంకన్న, జీఎం(కో ఆర్డినేషన్) శ్రీ టి.శ్రీనివాస్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

# తడిసిన దాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయాలి

**ఖమ్మం,(క్రైమ్ మిర్రర్):** తుఫాన్ మూలంగా నష్టపోయిన రైతులను, నిర్వాసితులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు-కూలీ సంఘం ఆధ్వర్యంలో తాహసిల్దార్ కు వినతిపత్రం అందించారు ఈసందర్భంగా సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ,ఏ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు కా,, సిద్ద బోయిన జీవన్, కా,, జిట్టబోయిన రామచంద్రు, అరుణోదయ రాష్ట్ర నాయకలు కా,గుండె శ్రీను,ప్రగతి శీల యువజన సంఘం రాష్ట్ర నాయకులు కా,జోగ రణదిర్ కా,, వల్లపు సాంబ రాజు పాల్గొని మాట్లాడుతూ మెంథా తుఫాన్ రెండు తెలుగు రాష్ట్రాల జనజీవనాన్ని అతలాకుతలం చేసిందని, వాగులు, వంకలు పొంగిపొర్లడం, రోడ్లు తెగిపోయి, వంతెనలు కొట్టుకపోయి, రవాణా వ్యవస్థ ధ్వంసం అయిపోయిందని, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయని, ఇండ్లలోకి రెండు నుంచి ఐదు ఫీట్ల లోతుతో నీరు నిలిచిందని, రైలు,రోడ్డు మార్గాల రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయిందని, మెంథా తుఫాను ప్రధానంగా రైతాంగాన్ని తీవ్రమైన సంక్షోభంలో పడవేసిందని అన్నారు. ప్రాణా నష్టం కూడా జరిగిందని తెలిపారు. నోటికొచ్చిన వరి పంట లక్షల ఎకరాలలో నీట మునిగిపోయిందని, మొక్కజొన్న తడిసి నాణ్యత కోల్పోయిందని, పత్తి పంట ఏరటానికి రాకుండా పంట చేలలోనే తడిసి నల్లగా మారి మొలకెత్తి పరిస్థితి ఏర్పడిందని, ఒకవైపు అనావృష్టి మరోవైపు తీవ్రమైన మొంత తుఫాను రైతులను కోలుకోలేని దెబ్బ కొట్టిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన నష్టాన్ని అంచనా వేయుటకు క్షేత్రస్థాయిలో బృందాలను ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతిపదికన నష్ట నివారణ చర్యలు చేపట్టాలని,పంటల బీమాలేకపోవడం వలన పూర్తిగా నష్టపోయిన పంటలకు నష్టపరిహారంగా వరికి ఎకరా ఒక్కంటికి 30000, పత్తికి 50,000 రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని, తేమతో సంబంధం లేకుండా మార్కెట్కు వచ్చిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ఇసుక మేటలు పెట్టిన భూములను చదును చేసి సేద్యానికి అనుకూలంగా తయారు చేయటానికి ఖర్చు అంచనా వేసి ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందజేయాలని, పూర్తిగా నష్టపోయిన మిరప తోటలకు ఎకరాల 50 వేలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పైన తెలిపిన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత రైతు- కూలి సంఘం (ఏఐకేఎంఎస్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు-కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎం.ఎస్), సిపిఐ (ఎం ఎల్ న్యూడెమోక్రసీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## మోడల్ స్కూల్ విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ

**మరిపెడ,నవంబర్ 1 (క్రైమ్ మిర్రర్):** మిషన్ విద్య విజ్ఞాన్ సేవ కార్యక్రమం లో భాగంగా, నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిపెడ మోడల్ స్కూల్లో 8వ తరగతి విద్యార్థులకు ఎన్ఎంఎంఎస స్కాలర్షిప్ పరీక్షా స్టడీ మెటీరియల్స్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మొహమ్మద్ అక్తర్ మాట్లాడుతూ...ప్రభుత్వ విద్యార్థుల భవిష్యత్తు సాధనలో భాగస్వామ్యమవుతూ, విద్యా అభివృద్ధి కోసం సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఎన్ఎఫ్హెచ్‌సి ఫౌండేషన్ పాత్ర ప్రశంసనీయం అని తెలిపారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు,శాస్త్రవేత్త మోహన్ జయకృష్ణ మాట్లాడుతూ,విద్యార్థులు తమ భవిష్యత్ లక్ష్యాల సాధనలో సరైన మార్గదర్శకత్వం కోసం ఎన్ఎఫ్హెచ్‌సి ఫౌండేషన్ వాట్సాప్ నంబర్ 78927 82387 ద్వారా సంప్రదించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు జానకిరాములు,మణిత, నాగరాజు,శైలజతో పాటు విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదలచేయాలి

**తొర్రూరు, నవంబర్ 1 (క్రైమ్ మిర్రర్):** పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలని పిడి ఎస్ యు డివిజన్ కార్యదర్శి ఉడుత వేణు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నిర్వహించిన సమావేశంలో వేణు మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లు, ఫీజు రియంబర్స్మెంట్ రూ. 8,300 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాలు దాటిన నేటి వరకు విద్యాశాఖ మంత్రి నియమించకపోవడం శోచనీయమన్నారు. ఒక్క జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం అజారుద్దీన్ కి మంత్రి పదవి ఇవ్వడం అనేది కాంగ్రెస్ పార్టీ అనైతికతకు నిదర్శనమని,విద్యార్థుల భవిష్యత్తును తాకట్టు పెట్టిన సొమ్ముతో జూబ్లీహిల్స్ ఎన్నికలకు కోట్లు ఖర్చు పెడుతున్నారని, సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అఖిల్,ఉపాధ్యక్షులు సిద్దు,నాయకులు సాయి సందీప్,ఉదయ్ కిరణ్,బన్నీ,సాయి పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం

**మహబూబాబాద్, నవంబరు 1, (క్రైమ్ మిర్రర్):** మొంథా తుఫాన్ నేపథ్యంలో మహబూబాబాద్ నియోజకవర్గం వ్యాప్తంగా అధిక మొత్తంలో వర్షపాతం నమోదు కావడంతో నియోజకవర్గ వ్యాప్తంగా పంటలు దెబ్బతిన్నాయి. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ వ్యవసాయ శాఖ అధికారితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఏ ఒక్క రైతుకు నష్టం జరగకుండా పంట నష్టం అంచనా వేయాలని ఆయన అధికారులకు సూచించారు.వ్యవసాయ శాఖ అధికారులు అంకితభావంతో పనిచేయాలి అని ఎమ్మెల్యే డా మురళీ నాయక్ అన్నారు.

# 18 రాష్ట్రాల్లో ఎస్సీలుగా కొనసాగుతుంటే తెలంగాణలో రజకులు బీసీలా :పాలడుగుల సురేందర్

- తక్షణమే అసెంబ్లీలో తీర్మానం చేయాలన్న ఐలోని అభిషేక్
- దోబిలకు దేశవ్యాప్తంగా ఒకే రిజర్వేషన్ కల్పించి న్యాయం చేయాలి గువ్వల అనీల్ రాజ్



**హన్మకొండ, నవంబర్ 01(క్రైమ్ మిర్రర్)::** ఒకే దేశం ఒకే రాజ్యాంగం ఒకే కులం ఒకే వృత్తి ఒకే రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ముఖ్యసలహాదారులు పాలడుగుల సురేందర్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. హన్మకొండ జిల్లా కేంద్రంలో శనివారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఐలోని అభిషేక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర కళామండలి ప్రధాన కార్యదర్శి యామంకి యుగేంధర్ హాజరై మాట్లాడుతూ 78 సం.ల స్వాతంత్ర్య భారత దేశంలో ఒకే వృత్తి చేసే దోబీలకు భిన్న రిజర్వేషన్ లు ఉండటం చేత ఆర్థిక రాజకీయ సామాజిక అసమానతలు ఏర్పడే ప్రమాదం ఉందని కాబట్టి ఒకే రిజర్వేషన్ ను అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఆనాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ దోబీల స్థితిగతులను గమనించి 56/1984 ఆర్డినెన్సును జారి చేసినప్పటికీ దురదృష్టవశాత్తు 11 రాష్ట్రాలు చేరకపోవడం నేడు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని రజకులపై సాంఘిక బహిష్కరణలు , హత్యాచారాలు , హత్యలు ,దూషణలు ఇలా సమాజంలో మానసికంగా ఆవేదన చెందుతున్నారని అంతేకాకుండా పుట్టుక నుంచి చావు వరకు శుభ అశుభ కార్యక్రమాలు ఇలా అనేక అంటరాని పనులు నేటికీ చేస్తున్న ఏకైక కులం రజకులు కాబట్టి మిగతా రాష్ట్రాలలాగే తెలుగు రాష్ట్రాల రజక కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తన మాటను నిలబెట్టుకోవాలని రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక అన్నారు. ఈ కార్యక్రమంలో రచయిత చట్ల వెంకన్న, ఈస్ట్ జోన్ కన్వీనర్ నార్లగిరి కుమారస్వామి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గువ్వల అనీల్ రాజ్, ఐనవోలు మండల అధ్యక్షులు చాగంటి హన్మయ్య,మాదరపు లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి షరతులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలి.

- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన సిపిఐ బృందం.



**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 01(క్రైమ్ మిర్రర్):** ఎలాంటి షరతులు లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. 17 కు పైగా తేమ శాతం ఉన్న వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటూ సిపిఐ నాయకులు ఆందోళన నిర్వహించారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతు సంఘం నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకంలో జరుగుతున్న మోసాలను సిపిఐ నాయకులు గుర్తించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఒక్కో బస్తా 40 కిలోల 600 గ్రాములు తూకం వేయాల్సి ఉండగా 41 కిలోలకు పైగా తూకం వేయడం పట్ల వారు ఆగ్రహించారు. తూకంలో రైతులను మోసం చేస్తున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలంటూ ఆందోళన నిర్వహించారు. విషయం తెలుసుకున్న మండల వ్యవసాయ అధికారిణి పావని వచ్చి తూకంలో తేడాలను సవరించాలని ఆదేశించారు. జిల్లా అధికారుల ఆదేశాలు అందిన వెంటనే 20% లోపు తేమ ఉన్న ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపడతామని ఆమె తెలిపారు. వరుసగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున ధాన్యం మొలకెత్తి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని 20% తేమ ఉన్న కొనుగోలు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య కలకొండ సంజీవ, రైతు సంఘం నాయకులు తోకల రాంరెడ్డి,నల్లవెల్లి ముత్యాలు, పల్లె మల్లారెడ్డి, ముత్యాల అంజయ్య, వీరమల్ల యాదయ్య, సుర్వి నరసింహ,మంచాల జంగయ్య,పందుల యాదగిరి, పల్లె రాములు, పల్లె గోపాల్ రెడ్డి, పబ్బు మారయ్య, చిలివేరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**తుర్కయంజాల్, నవంబర్ 1:** మైనారిటీలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మైనారిటీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 200మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి తొర్రూరులోని ఓ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ మైనారిటీల అభివృద్ధికి కాంగ్రెస్ సర్కార్ కృషి చేస్తుందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. త్వరలోనే మరింతమంది మైనారిటీలకు కుట్టుమిషన్లు అందజేస్తామన్నారు. మహిళలకు కుట్టుమిషన్లు ఇవ్వడమే కాకుండా, ప్రభుత్వం పనికూడా కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీజీ కాబ్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి తక్కువ ధరకు మెటీరియల్ సప్లై చేయాలి

**-ఎంపీడీవో జలంధర్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మెటీరియల్ సప్లై విషయంలో అధిక రేట్లకు కాకుండా, పేదవారు నిర్మించుకునే ఇంటి విషయంలో తక్కువ ధరకు మెటీరియల్ సప్లై చేయాలని మండలంలోని ట్రేడర్స్ మరియు మేస్త్రీలతో సమావేశాన్ని ఎంపీడీవో జి జలంధర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఇసుక రవాణా కూడా తక్కువ ధరకు సరఫరా చేయాలని,ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను త్వరగా పూర్తి అయ్యేలా సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో తహసిల్దార్ దశరథ,ఏ ఈ కిరణ్ హెడ్ కానిస్టేబుల్ పురుషోత్తం,ట్రేడర్స్ యజమానులు ఇటుక బట్టి యజమాని, మేస్త్రీ లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో వెల్వర్తి గ్రామానికి చెందిన సుంకోజు ఈశ్వరమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు,చాలా నిరుపేద కుటుంబం సమాచారం తెలిసిన వెంటనే ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత వెలిమినేటి జంగారెడ్డి 5000/ వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వెల్వర్తి గ్రామ పెద్దలు ఏ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**తుర్కయంజాల్, నవంబర్ 1:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కోహెడలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని టీజీ క్యాబ్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, తుర్కయంజాల్ రైతు సేవా సంఘం పాలకవర్గ సభ్యులు కొత్త రాంరెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, సామ సంజీవరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, కృష్ణారెడ్డి, కొండ్రు స్వప్న శ్రీనివాస్, బీజేపీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు బలదేవరెడ్డి, పలువురు నాయకులు, రైతులు, డీసీఎంఎస్ సిబ్బంది పాల్గొన్నారు.





# బాధిత కుటుంబానికి అండగా రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** కడ్తాల్ మండలంలోని ఎక్వాయిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మాదాపూర్ గ్రామానికి చెందిన బొజ్జ ఎల్లమ్మ శుక్రవారం సాయంత్రం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ జెడ్పీటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి ఎల్లమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఎల్లమ్మ మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఎల్లమ్మ కుటుంబ సభ్యులకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. 5వేలు ఆర్థిక సహాయం అందించగా స్థానిక బీఆర్ఎస్ నాయకులు జెనిగల మహేష్ యాదవ్ రూ. 5వేలు ఆర్థిక సాయం అందించారు. ఎక్వాయిపల్లి బి ఆర్ ఎస్ నాయకులు రూ. 5వేలు అందించారు అలాగే కడ్తాల్ మండల కేంద్రానికి బీఆర్ఎస్ నాయకులు పోతుగళ్ళ మహేష్ శుక్రవారం గుండెపోటు తో మరణించారు. మహేష్ కుటుంబాన్ని పరామర్శించి ట్రస్టు ద్వారా రూ. 5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ వీరయ్య, సేవ్య నాయక్, వెంకటయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, మాజీ సర్పంచ్ వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ ముత్యాలు, నాయకులు బిక్షపతి, పాండు, మహేష్, కిష్టయ్య, రాకేష్, రాజేష్, నవీన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గోపాష్టమి వేడుకలు

**చౌటుప్పల్.నవంబర్ 01. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పాటిమిది ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణంలో శనివారం విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ కమిటీల ఆధ్వర్యంలో గోపాష్టమి కార్యక్రమంను నిర్వహించారు. ఈ నేపథ్యంలో కార్యకర్తలు కలిసి గోవదను అరికట్టడానికి, గోవులను రక్షించడానికి ప్రతిన భూని గోమాత పూజ చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా సేవా ప్రముఖ్ ఐలేని మైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. గోపాష్టమి సందర్భంగా విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ కార్యకర్తలు గోవులను పూజించి వాటి రక్షణకు ప్రతిన పూనుతారని తెలిపారు. 1966లో గోపాష్టమి రోజున ఢిల్లీలో జరిగిన ఒక సంఘటన స్మరించుకుంటుందని, ఆరోజున గోరక్షణ కోసం ప్రాణాలర్పించిన సాధువులు భక్తులకు నివాళులర్పిస్తారన్నారు. ప్రతి ఒక్కరు గోరక్షణ కోసం పాటుపడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సహాయా కార్యదర్శి గరిశే శేఖర్, బజరంగ్దళ్ జిల్లా కో కన్వీనర్ గోగు రవి,గోపనబోయిన నరేష్,వివేక్,నరేష్, బాలు, చింతల హేమంత్, అజయ్ సాయి సంతోష్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# తడసి మొలకెత్తిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జాంగిర్

**చౌటుప్పల్.నవంబర్ 01. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల మండల వ్యాప్తంగా సొసైటీ,ఐకేపీ కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి వరి ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జాంగిర్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేసినారు. శనివారం కందాల రంగారెడ్డి స్మారక భవనంలో జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కృష్ణయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఎండి జాంగిర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... మండలంలో రైతులు గత 25 రోజులుగా తాము పండించిన ధాన్యాన్ని తీసుకు వచ్చిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను నామమాత్రంగా ప్రారంభించి ప్రభుత్వము వివక్ష చూపుతోందని అన్నారు. కానీ ప్రభుత్వం తక్షణమే మార్కెట్లో ఉన్న ధాన్యాన్ని పరిమితి లేకుండా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండల వ్యాప్తంగా కాల్వలు, చెరువులు, బావులు, బోర్ల కింద నాటు పెట్టి కోతలు కోసిన వరి ధాన్యాన్ని ఆయా ఐకేపీ, సొసైటీ కేంద్రాలలో వరి ధాన్యము రాశులు పోసినా ప్రభుత్వము ఎందుకు కొనుగోలు చేస్తలేరని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేసారు. గత సంవత్సరం కూడా రైతుల ధాన్యం వెంట వెంటనే కొనుగోలు చేయకపోవడంతో ధాన్యాన్ని ఆయా కేంద్రాలలో నిల్వ చేసుకునేందుకు రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని



అన్నారు. ఇప్పటికే మార్కెట్ లలో వానకు తడుస్తూ వడ్లు మొలకెత్తి, నల్లగా మారి రైతులు నానా ఇంబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. దాన్యం మార్కెట్ లో నిల్వ చేసుకునేందుకు ఒకొక్క రైతు సుమారుగా 10 నుంచి 15 వేల రూపాయలకుపైగా పట్టాలకు ఖర్చు అయ్యే పరిస్థితి ఉందని ప్రభుత్వమే వరి ధాన్యం నిల్వ కోసం పట్టాలు, వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే మండల వ్యాప్తంగా అన్ని కేంద్రాలలో వరి ధాన్యం కొనుగోలు చేపట్టకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని జాంగిర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, చింతల సుదర్శన్,బోయ యాదయ్య, మండల కమిటీ సభ్యులు అంతటి అశోక్, పొట్ట శ్రీను, జక్కిడి దేవేందర్ రెడ్డి, బోదాస్ వెంకటేష్, కొండే శ్రీశైలం, చెరుకు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

**చౌటుప్పల్.నవంబర్ 01. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ పురపాలక కేంద్ర పరిధి చిన్న కొండూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎన్నికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి కిరణ్ తెలిపారు. గత నెల 31వ తేదీ శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయిలో ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన అండర్ -14 ఫుట్బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ రవి కిరణ్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎం ప్రణీత, సిహెచ్ శివాని, అలాగే ఏడో తరగతి చదువుతున్న సిహెచ్ కార్తికేయలు రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు వికారాబాద్ లో ఈనెల 3 నుంచి 5తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి అండర్ -14 విభాగాలలో పాల్గొంటారని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో నెగ్గి జాతీయస్థాయిలోకి ఎన్నిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.






# మణికొండ మున్సిపాలిటీలో పార్కు స్థలాలను కాపాడిన హైడ్రా అధికారులు

**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీ ప్రాంతంలో అక్రమంగా ఆక్రమించిన పార్కు స్థలాన్ని హైడ్రా అధికారులుకాపాడారు. వెంకటేశ్వర కాలనీలోని 1600 గజాల పార్కు స్థలం, అలాగే తిరుమల హిల్స్‌లో 6050 గజాల పార్కు స్థలం, వెస్టన్ ప్లాజాలో 1.5 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కొందరు కబ్జాదారులు కబ్జా చేసుకున్నారు. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా అధికారులు శనివారం వీటిని ప్రభుత్వ స్థలంగా గుర్తించారు. జేసీబీలు, భారీ పోలీసుల బందోబస్తు మధ్య అక్రమణాలను కూల్చివేశారు. పార్కులు, ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే సహించేది లేదని ఎంతటి వారైనా ఉపేక్షించమని స్పష్టం చేశారు.





## ముస్లిం స్మశాన వాటికలో వీధి దీపాల కోసం విద్యుత్ స్తంభాల ఏర్పాటు

**ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

**కూకట్ పల్లి, నవంబర్ 01 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ముస్లిం స్మశాన వాటికలో వీధి దీపాల కోసం నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఇరవై సిమెంట్ స్తంభాలు అమర్చే పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల భద్రత, సౌకర్యం కోసం డివిజన్ పరిధిలో ఉన్న డార్క్ స్పాట్లను గుర్తించి వీధిలైట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ముస్లిం గ్రేవ్ యార్డ్ లో మొత్తం ఇరవై స్తంభాలను ఏర్పాటు చేస్తున్నామని, త్వరలో వాటికి లైట్స్ ను అమర్చి గ్రేవ్ యార్డ్ లో వెలుగులు విరజిమ్మేల చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వీధిలైట్లు ఏర్పాటుతో చీకటి ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలు కూడా జరగకుండా ఉంటాయన్నారు. కార్యక్రమంలో గ్రేవియార్డ్ జనరల్ సెక్రటరీ షౌకత్ అలీ మున్నా, చిన్న ఖాజా, ఖాజా మియా, షేక్ గౌస్, ఫిరోజ్, మహమ్మద్ గౌస్, ఖలీమ్, మహేష్, రాజు గౌడ్, గ్రేవీ యార్డ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు తథ్యం

**ఇంటింటి ప్రచారం నిర్వహించిన కొలన్ హన్మంత్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 01 (క్రైమ్ మిర్రర్) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు తథ్యమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా స్టార్ క్యాంపెనర్ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్ మాల్ రెడ్డి రామ్ రెడ్డి తో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కలిసి ఇంటి ఇంటి ప్రచారం చేస్తూ కర పత్రాలు పంచుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వల్లాల నవీన్‌యాదవ్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# హైడ్రా కూల్చి వేతలు చేపట్టిన ఆగని కబ్జాలు.

**పరికి చెరువు పరిరక్షణ కమిటీ.**

**కూకట్ పల్లి, నవంబర్ 01 (క్రైమ్ మిర్రర్) :** హైడ్రాధికారులు ఓ పక్క కూల్చివేతలు చేపడుతున్నప్పటికీ కబ్జాదారులు కబ్జాలు చేయకుండా ఆగడం లేదు. కుత్బుల్లాపూర్ మండలంలోని జగద్గిరిగుట్ట, ఎల్లమ్మ బండ, కూకట్ పల్లి, ఆల్విన్ కాలనీ లో విస్తరించి ఉన్న పరికించి చెరువు ను రక్షించాలని కోరుతూ గత కొద్దీ సంవత్సరాలనుండి నుండి చెరువు పరిరక్షణ కమిటీ పేరుతో ఉద్యమిస్తుంటే హైడ్రా లో వినతిపత్రం సమర్పించటం వల్ల గత ఫిబ్రవరి నెలలో హైడ్రా వచ్చి అక్రమ నిర్మాణాలను గుర్తించి కూల్చివేశారు. కానీ మళ్ళీ కూల్చిన చోట నిర్మాణాలు జరగడమే కాకుండా మరింత విస్తరించాయని ఇలాగే కొనసాగితే పరికి చెరువు ఆనవాళ్ళు లేకుండా పోయే ప్రమాదం ఉంది కాబట్టి హైడ్రా మరోసారి ద్రుష్టి పెట్టి అక్రమంగా ఏర్పడ్డ నిర్మాణాలను కూల్చివేసి ఉన్న పరికి చెరువునైన కాపాడాలని శనివారం జగద్గిరిగుట్ట లో పరికి చెరువు పరిరక్షణ కమిటీ సభ్యులు సమావేశామై ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైడ్రా ఇతర చెరువులను అభివృద్ధి చేసినట్టు పరికి చెరువు ను అభివృద్ధి చెయ్యాలి. సరిహద్దులను నిర్ణయించి హద్దులను ఏర్పాటు చెయ్యాలి.



అక్రమంగా కబ్జా చేస్తూ స్థలాన్ని అమ్ముతున్న కబ్జాదారుడి పై పిడి యాక్ట్ అమలు చెయ్యాలి. ఈ విషయం పై స్పందన రాకపోతే మరోసారి హైడ్రా కు వినతిపత్రం ఇవ్వడమే కాకుండా ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమం చేపట్టుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరికి చెరువు పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఉమా మహేష్, సభ్యులు సాయి పంతులు, పవన్, ప్రవీణ్, బాబు, సహాదేవ్ రెడ్డి లు పాల్గొన్నారు.

# గీతాంజలి విద్యార్థుల ప్రతిభకు వేదిక స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్





**విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని సృజనాత్మకతను పెంపొందింప చేస్తుంది**

**గీతాంజలి గ్రూపు చైర్మన్.. పి శ్రీనివాస రావు**

**కూకట్ పల్లి, నవంబర్ 01 (క్రైమ్ మిర్రర్) :** స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ అండ్ ఆర్ట్ ఎగ్జిబిషన్ గీతాంజలి స్కూల్ విద్యార్థుల ప్రతిభకు వేదికగా నిలిచిందని గీతాంజలి పాఠశాల గ్రూపు అఫ్ చైర్మన్ పి శ్రీనివాసరావు అన్నారు. శనివారం కూకట్ పల్లి, వివేకానంద నగర్, సప్తగిరి కాలని లోని గీతాంజలి ఒలింపియాడ్ స్కూల్(ప్రైమరి) లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ అండ్ ఆర్ట్ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తమ తల్లిదండ్రుల ముందుకు వచ్చి, తాము నేర్చుకున్న పాఠాలను, ప్రాజెక్టులను, సృజనాత్మక కళాకృతులను ఎంతో ఆత్మవిశ్వాసంతో ప్రదర్శించారు. విద్యార్థుల ప్రదర్శనలు వారి ఆత్మవిశ్వాసంతో కూడుకున్న ఆలోచనాత్మకతతో ప్రదర్శించిన వారి నైపుణ్యతను వారు నేర్చుకునే విధానాన్ని ప్రతిబింబించాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సయ్యద ఖురాతుల్ అయన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ నేర్చుకునే సామర్థ్యాన్ని తల్లిదండ్రులతో పంచుకోవడమే కాకుండా, తమ ప్రతిభను గర్వంగా చూపించే అవకాశం పొందారని తెలిపారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థుల సృజనాత్మకతను ప్రశంసిస్తూ, గీతాంజలి స్కూల్‌లో ఇచ్చే ప్రోత్సాహక వాతావరణాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళా ప్రదర్శనలో విద్యార్థులు తయారు చేసిన పెయింటింగ్స్, క్రాఫ్ట్ వర్క్ ఆకర్షణగా నిలిచాయి. ఈ మొత్తం కార్యక్రమం విద్యార్థుల ప్రతిభను వెలికితీసే వేదికగా నిలిచింది. గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ పి.శ్రీనివాస రావు ఇలాంటి సమావేశాలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, వారి విద్యా ప్రస్థానాన్ని, తల్లిదండ్రులు సమీక్షించుకునేందుకు గొప్ప వేదికగా నిలుస్తాయి అని అన్నారు. గీతాంజలి స్కూల్ అకాడెమిక్ డైరెక్టర్ (ప్రైమరి) శివాని ఖత్తర్ మాట్లాడుతూ విద్యార్థులకు స్వీయ సామర్థ్యాన్ని పెంచడమే కాక, తల్లిదండ్రులు తమ పిల్లల విద్యా ప్రగతిని చక్కగా అర్థం చేసుకొని, మార్గనిర్దేశం చేయడానికి ఉపయోగపడే అద్భుతమైన అవకాశం అని తెలిపారు. గీతాంజలి స్కూల్ ఇతర ప్రిన్సిపాల్స్ విధ్యార్థులని, వారి తల్లిదండ్రులని, ఉపాద్యాయులని అభినందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందున విద్యార్థులను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

**కుత్బుల్లాపూర్, నవంబర్ 01 (క్రైమ్ మిర్రర్):** భారతదేశ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పర్యావరణ ప్రేమికులు సామాజిక వేత్త కోలా రవీందర్ ముదిరాజ్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా శుక్రవారం సూరారం చౌరస్తాలో నార్త్ సిటీ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బోలా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ అప్పటి నైజాం పాలనలో హైదరాబాదును విలీనం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. విద్యార్థులు ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పీఈటి, ఉపాధ్యాయులు రమేష్ నాయక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ఎస్ఎస్ అంటే దేశభక్తులను తయారు చేసే పరిశ్రమ

## దేశ గౌరవాన్ని దిగజార్చడం కాంగ్రెస్కు అలవాటే!

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.**

**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి:** దేశంలో శాంతిభద్రతల సమస్యలకు కారణం బిజెపి ఆర్ఎస్ఎస్ అని దేశంలో ఆరెస్సెస్ ను నిషేధించాలని ఏఐసీసీ మల్లిఖార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకొని కోట్లాదిమంది జాతీయ వాదులకు క్షమాపణ చెప్పాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ డిమాండ్ చేశారు. ఆర్ఎస్ఎస్ అంటే సేవా భావంతో కూడిన జాతీయ వాదులను దేశభక్తులను తయారు చేసే గొప్ప పరిశ్రమ అని అలాంటి సంస్థపై నీచంగా ఆరోపణలు చేయడం సూర్యుడిపై ఉమ్మేయడం లాంటిదేనని అన్నారు. ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 18 విభాగాలు సేవాభావంతో పనిచేస్తున్నాయని ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఉత్తర భారతదేశం అతలాకుతలమైతే ముందుండి సేవలందించిన సంస్థ ఆర్ఎస్ఎస్ అని అంతేకాకుండా మొన్న మొంత తుఫాన్ ప్రభావం వల్ల ఖమ్మం వరంగల్ జిల్లాలు నీట మునిగితే తెలంగాణ ప్రభుత్వం కంటే ముందే స్పందించి బాధితులకు నిత్యవసరాలు సరాఫరా చేసి ఆదుకున్న సంస్థ ఆర్ఎస్ఎస్ అని కొనియాడారు. ఇందిరాగాంధీ హయాంలో 2500 మంది సిక్కులను ఊచకోత కోసిందని రాజీవ్ గాంధీ హయాంలో 5000 పైచిలుకు తమిళులను చంపితే మల్లిఖార్జున ఖర్గేకు దేశభక్తులుగా కనిపిస్తున్నారని కానీ ఒక్క గాంధీని చంపిన గాడ్సే మాత్రం దేశద్రోహిగా కనిపిస్తే ఆర్ఎస్ఎస్ సంస్థను నిందించడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో మత ఘర్షణలు అన్ని కాంగ్రెస్ హయాంలోనే జరిగాయని గత పదకొండున్నర ఏళ్ల బిజెపి పాలనలో దేశంలో ఒక్క మత ఘర్షణ జరిగినట్లు నిరూపించగలరా



అని ప్రశ్నించారు. ఖర్గే కుటుంబం ఎంఐఎం వల్ల బలి అయిందన్న విషయం మరచిపోయి సిగ్గు లేకుండా ఏఐసీసీ అధ్యక్షుడి హోదాలో ఉండి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎంఐఎంతో అంటకాగడం కాంగ్రెస్ పార్టీ విధానాలకు నిదర్శనం అని అన్నారు. ఆర్ఎస్ఎస్ లేకుంటే పంజాబ్, జమ్మూ కాశ్మీర్, పశ్చిమబెంగాల్ పాకిస్తాన్లో అంతర్భాగం అయ్యేవని స్వయం సేవకులు ప్రచారకుల సహాయంతో నిస్వార్థంగా దేశానికి సంస్కృతికి సేవలందిస్తున్న అతిపెద్ద జాతీయవాద సంస్థ ఆర్ఎస్ఎస్ అని కాంగ్రెస్ పార్టీ తెలుసుకోవాలన్నారు. దేశ గౌరవాన్ని సైనికుల త్యాగాలను దిగజార్చే విధంగా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శులు షేర్ అంజన్న తోడేటి గట్టయ్య నాయకులు తడగొండ శ్రీనివాస్ పూసాల సునీల్ మహేష్, శ్రీరామ్ చారి చిక్కుల మహేష్ బాసవేని రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు కూలీల ఆవేదన

**-మేడిగడ్డ గేట్లు మూసివేయడంతో ఇబ్బందులు పడుతున్న కూలీలు**

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజ్ నేడు రైతు కూలీల సమస్యలకు కేంద్ర బిందువుగా మారింది. తెలంగాణకు సరిహద్దు రాష్ట్రమైన మహారాష్ట్రలోని పోచంపల్లి, వడిదం, కొత్తపల్లె, నడిగూడ గ్రామాల నుండి రోజు వందలాది మంది కూలీలు ఇటు తెలంగాణ రాష్ట్రంలోని అంబటి పెల్లి, సూరారం గ్రామాలకు జీవనోపాధి కోసం వస్తూ ఉంటారు. బ్రిడ్జ్ గేట్లు మూసివేయడంతో కూలీలకు కాలినడక తప్పడం లేదు దాదాపు 30 నిమిషాలు సమయం నడవడానికే కేటాయించే పరిస్థితి నెలకొంది దీంతో కూలీ సమయం వృధా అవుతుందని రైతు కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యారేజ్ గేట్లు కుంగిపోవడంతో బ్రిడ్జి గేట్లు మూసివేయాల్సిన పరిస్థితి నెలకొందని అధికారులు చెబుతున్నారు. బ్రిడ్జి గేట్లు మూసివేయడంతో వాహనదారులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



## రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు జెడ్పి పాఠశాల విద్యార్థులు ఎంపిక

**చౌటుప్పల్. నవంబర్ 01. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండల కేంద్రంలోని దండు మల్కాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పీ మంజుల తెలిపారు. నవంబర్ 3 నుండి 5 వరకు వికారాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొంటారని ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. అండర్-14 విభాగంలో యస్. హారిక, ఎం.తన్మయశ్రీ, ఏ. జశ్వంత్ అలాగే అండర్-17 విభాగంలో యు. శ్రీజ, బి.శ్రీదేవి,యు. మేఘన లు రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీలలో పాల్గొన్న పోతున్నట్లు తెలిపారు. ఈ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. మంజుల, పి.డి భావన, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.






## ఘనంగా శ్రీమత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ యాదాద్రి భువనగిరి :** వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలిసిన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు తేది: 31.10.2025 నుండి తేది:05.11.2025 వరకు నిర్వహిస్తున్న సందర్భంగా బ్రహ్మోత్సవాలలో భాగంగా, తేది:01.11.2025 శనివారం ఉ.8.00 గం.ల నుండి విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, యాగశాల ప్రవేశం, చతుస్థానార్చన అగ్నిప్రతిష్ఠ, ద్వారతోరణ ధ్వజకుంభ ఆరాధన, మూర్తి కుంభారాధన,నిత్యహోమాలు,పూర్ణాహుతి, శేషవాహన సేవ తదుపరి ఉ.11.00 గం.లకు ధ్వజారోహణం గరుడ ముద్దలు, బలిహరణం,నివేదన, తీర్థప్రసాద గోష్ఠి నిర్వహించడ మైనది. తదుపరి పాలకుర్తి కళాకారులచే ఒగ్గుడోలు, బోనాల కోలాటం కార్యక్రమం నిర్వహించడమైనదని కార్య నిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమాలలో దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు, ధర్మకర్తలు కొడితాల కరుణాకర్, బండి రవికుమార్, ఈతాప రాములు, అర్చకులు,సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పర్యవేక్షించిన కాంగ్రెస్ నాయకులు

**చౌటుప్పల్.నవంబర్ 01. క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా,



చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో నేడు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే ఉచిత కంటి వైద్య శిబిర ఏర్పాట్లు పనులను శనివారం మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకట్ రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేన రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, సీఐ మన్మధ కుమార్, ఎస్సై అజయ్ భార్గవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు పనులను పర్యవేక్షించారు. నేడు జరగబోయే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పురపాలక, మండల కేంద్ర పరిధి గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కోరారు.

### ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**చౌటుప్పల్. నవంబర్ 01. క్రైమ్ మిర్రర్ :** కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రం లక్కారం గ్రామ పరిధిలోని సెంట్ జాన్ పాఠశాలలో నేడు ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారని చౌటుప్పల్ మండలంలోని అన్ని గ్రామాలలో నివసించే ప్రజలు ఈ ఉచిత కంటి వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి కోరారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నేడు ఉదయం 9 గంటల నుండి ప్రారంభమవుతుందని తెలిపారు. వారు తెలిపారు. కంటి శుక్లాల ఆపరేషన్ అవసరం ఉన్న వారిని వెంటనే హైదరాబాద్ తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి తీసుకొస్తారన్నారు.

# మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాం

**రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి**

**గండిపేట(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు పాటుపడుతున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని ప్రజాభవన్ ప్రాంతంలో అభివృద్ధి పనులలో భాగంగా నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు పనులను ఆయన శనివారం జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి పనులను పర్యవేక్షించారు. అదే విధంగా పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నాణ్యత లోపాలు లేకుండా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట కూడా పనులను ప్రారంభించి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. ప్రజా శాశ్వత సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇంకా డివిజన్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకోని వస్తే అధికారులతో



మాట్లాడి ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటానని బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, ఏన్ను శ్రీనివాస్‌రెడ్డి, బాలరెడ్డి, అనిల్ గుత్తా, జంగారెడ్డి, సతీష్‌రెడ్డి, సాయిహర్ష, బల్లశివ, మధుసూధన్‌రెడ్డి, ఎన్ను శంకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, బాలరెడ్డి, శ్రీను, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తుపదార్ధాల జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దు

**ఐసీడీఎస్ శేరిలింగంపల్లి ప్రాజెక్టు సూపర్‌వైజర్ పద్మజ**

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజలు మత్తుపదార్ధాల జోలికి వెళ్లి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దు అని ఐసీడీఎస్ శేరిలింగంపల్లి ప్రాజెక్టు సూపర్‌వైజర్ పద్మజ అన్నారు. శనివారం మైలార్‌దేవ్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల వినియోగం%-%వాటి వల్ల జరిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం అత్యంత ప్రమాదకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ, పోలీసు విభాగం అధికారులు, సిబ్బంది, ఆశావర్కర్లు, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## జనసంద్రమైన గూడెం గుట్ట

**-భారీగా తరలి వచ్చిన భక్తుల**

**-వ్రతాలు ఆచరించిన 600 మంది దంపతులు**

**దండేపల్లి,నవంబర్ క్రైమ్ మిర్రర్** తెలంగాణ అన్నవరంగ ప్రసిద్ధి చెందిన గూడెం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో శనివారం భక్తులు భారీగా తరలివచ్చారు. కార్తీక మాసం ఏకాదశి కావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో మార్మోగింది.ముందుగా పక్కనే ఉన్న గోదావరి నదిలో స్నానం ఆచరించి గుట్టకు వచ్చి మొక్కును చెల్లించుకున్నారు. సుమారు 600 మంది దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతన్ని ఆచరించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు దీప దానాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు నిర్వహించారు.



# జంతు ప్రాణసంరక్షణకి విరాళం అందజేయడం అభినందనీయం: 'డా. శ్రీనివాసరావు

**కోదాడ నవంబర్ 01 క్రైమ్ మిర్రర్ :** కోదాడ : స్థానిక ప్రాంతీయ పశు వైద్యశాలలో గత సంవత్సరం ప్రారంభించి పశు ఔషధ బ్యాంక్ నకు దాతలు ముందుకు వచ్చి పశు ఔషధాలు అందించడం అభినందనీయమని, సూర్యాపేట జిల్లా పశు వైద్యాధికారి పశు సంవర్ధక అధికారి దాచేపల్లి శ్రీనివాసరావు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నోరులేని మూగజీవుల ప్రాణ రక్షణకు దాత విష్ణు మహాదేవాంష్ చిన్నారి 7 200 విలువైన పశు వై ఔషధాలను విరాళంగా ఇవ్వడం చిన్నారి దాతృత్వాన్ని చాటుకుంటుందని తెలిపారు విరాళమిచ్చిన చిన్నారి తల్లి దండ్రులను అభినందించారు. పట్టణంలో పెద్ద ఎత్తున విరాళాన్ని సేకరిస్తున్న పశు ఔషధశాలను నడిపిస్తున్న ప్రాంతీయ పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా. పి.పెంటయ్యకి అందించారు. అలాగే డాక్టర్ పి పెంటయ్య మాట్లాడుతూ మనం నిత్యం ఎన్నెన్నో ఖర్చులు పెడుతుంటామని. అందులో కొద్దిగా ఇలా మూగజీవాల సంరక్షణకు ఉపయోగించడం చాలా మంచి కార్యక్రమానికి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమములో కాపుగల్లు ప్రాథమిక పశువైద్యకేంద్రం పశువైద్య సహాయ శస్త్ర చికిత్సలు డా సురేందర్, సిబ్బంది రాజు, చంద్రకళ పాల్గొన్నారు






## పదవులతో పని లేదు ప్రజా క్షేత్రంలో ప్రజల అవసరాలు తీర్చే విధంగా పని చేస్తా

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి**

**నారాయణపురం, నవంబర్ 01(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ నుండి చౌటుప్పల్ వెళ్లే రోడ్డు మార్గం పూర్తిగా గుంతల మయంగా మారడం వల్ల మేజర్ గ్రామ పంచాయతీ కావడంతో పాటు గ్రామంలో దేశంలోనే మొట్ట మొదటి గురుకుల పాఠశాల ఉండటం వల్ల రద్దీ పెరగడంతో వాహనాలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది అని గ్రామ ప్రజలు చలమల్ల కృష్ణ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే వారు సానుకూలంగా స్పందించి అత్య అవసరం ఉన్న చోట సర్వేల్ గ్రామం నుండి అల్లందేవి చెరువు గ్రామం వరకు డోజర్ పెట్టి గుంతల మయంగ మారిన రోడ్డుకు ఇరువైపుల మరమత్తులు చేయించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో చలమల్ల యువసేన అధ్యక్షులు మునుగోడు నియోజకవర్గం శ్రీరామోజు హరికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయ నర్సింహ్మా, పగిళ్ల శీను, ఎల్లంకి నరసింహ పగిళ్ల కృష్ణ, ఎల్లంకి జంగయ్య, నలరాజు మహేష్ ,వడ్డేపల్లి రాజు, చిలుక రాజు అనిల్, బోయ అనిల్, సుర్గి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు .

## కళ్యాణ లక్ష్మి పథకం నిరుపేద ఆడబిడ్డలకు ఒక వరం: పద్మావతి రెడ్డి

**కోదాడ నవంబర్ 01 క్రైమ్ మిర్రర్** కోదాడ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు నిరుపేద ఆడబిడ్డల కు ఒక వరం లాంటివని దీనిని నిరుపేదలంతా సద్వినియోగం చేసుకోవాలని కోదాడ శాసన సభ్యురాలు నలమాల పద్మావతి రెడ్డి అన్నారు శనివారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని 100 మంది లబ్ధిదారులకు ఒక కోటి 93 లక్షల 2 వేల 156 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాల తల్లిదండ్రులకు బిడ్డల వివాహ సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాల తల్లిదండ్రుల భారం తగ్గించేందుకు కళ్యాణ లక్ష్మి పథకం అందజేస్తుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని, నిరుపేద కుటుంబాలు ఈ పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి కోదాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామరెడ్డి కాపుగల్లు కాపుగల్లు మాజీ సర్పంచ్ తొండపు సతీష్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సులోచన రావు ఎడవల్లి బాల్ రెడ్డి కర్రి శివా సుబ్బారావు గంధం యాదగిరి వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు



# తలండి శ్రావణి కుటుంబాన్ని ఆదుకోవాలి

**రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాల పిలుపు.**



కాగజ్ నగర్ రూరల్: నవంబర్1క్రైమ్ మిర్రర్ ఈరోజు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక యాదవ సంఘం యొక్క భవనంలో తలండి శ్రావణి కుటుంబాన్ని ఆదుకోవాలని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్. అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశ ఏర్పాట్లు చేశారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ కుమురం భీం జిల్లాలోని , దహెగాం మండలం, గెర్రె గ్రామానికి చెందిన ఆదివాసీ మహిళ తలండి శ్రావణి (21 సం") అదే గ్రామం బీసీ కులానికి చెందిన శివార్ల శేఖర్ లు 2024 అక్టోబర్ 10న బెల్లంపల్లిలో ప్రేమ వివాహం చేసుకున్నారు. శేఖర్ తండ్రి శివార్ల సత్తయ్య, వారి కుటుంబ సభ్యులు ఈ కులాంతర వివాహాన్ని అంగీకరించలేదు. దీనితో ఈ జంట శ్రావణి తండ్రి చెన్నయ్య ఇంట్లోనే కాపురం ఉంటున్నారు. ఈ నెల 18న ఉదయం 11 గంటలకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో శ్రావణి మామ శివార్ల సత్తయ్య వారి కుటుంబ సభ్యుల (శివార్ల కుమార్, శివార్ల కవిత) తో కలిసి 9 నెలల నిండు గర్భిణీ అని కూడా చూడకుండా శ్రావణి కడుపులో, మర్మాంగంలో కత్తితో పొడిచాడు. ప్రాణభయంతో పరుగెత్తిన శ్రావణిని వెంటాడి గొడ్డలితో తల నరికి నడి వీధిలో హత్య చేశాడు. బిడ్డకు జన్మ నివ్వకూడదనే తలంపుతోనే ఈ కుల దురహంకార హత్యకు పాల్పడ్డారు. ఈ ఘటనలో శ్రావణి భర్త శేఖర్ తో సహా హత్యకు పథకం పన్ని శ్రావణి తల్లిదండ్రులను ఉదయాన్నే పొలం పనుల పేరుతో బలవంతంగా వాహనంలో తీసుకెళ్ళాడు. ఈ కుల దురహంకార హత్య జరిగి 14 రోజులు గడుస్తున్నా జిల్లా కలెక్టర్ గానీ, ఎస్పీ గానీ ఆ గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబానికి భరోసా కల్పించలేదు. ఈ నేపథ్యంలో ఈ నెల 25న నాతో పాటు, సి.ఐ.టి.యూ పార్టీ ప్రతినిధి బృందంతో వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించినట్టు తెలిపారు. శ్రావణిది ఇల్లు, భూమి లేని నిరుపేద కుటుంబం. తక్షణమే ఈ ఘటనపై విచారణ జరిపించి, శ్రావణి మామ శివార్ల సత్తయ్య, భర్త శివార్ల శేఖర్, మరియు కుటుంబ సభ్యులైన శివార్ల కుమార్, శివార్ల కవితలపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం తల్లీ, బిడ్డలను హత్య చేసిన కేసు నమోదు చేయాలి అని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి 6 నెలల్లో శిక్షించి బాధిత కుటుంబానికి రు.25 లక్షల ఎక్స్రేషియో, 5 ఎకరాల భూమితో పాటు, ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలి. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి. అలాగే జిల్లా కలెక్టర్, ఎస్పీ వెంటనే ఆ గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలి అని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు 140 పైగా కుల దురహంకార హత్యలు జరిగాయి. ఇవి ఇంకా కొనసాగే ప్రమాదకర పరిస్థితులున్నాయి. కావున ఇలాంటి దారుణాలను అరికట్టేందుకు ప్రభుత్వమే అవగాహన సదస్సులు నిర్వహిస్తూ, కుల, మతాంతర వివాహితుల రక్షణ చట్టం తీసుకరావాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయిస్తూ ఈనెల 10వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందుముట్టడి చేపట్టాలని తీర్మానించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్. ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వినోద. అనిత.కోశాధికారి షాహిన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి చాపిలే సాయికృష్ణ. పర్వత వినోద్ మున్నూరు కాపు సంఘం నాయకులు. నాగేశ్వరరావు పద్మశాలి సంఘం నాయకులు. ఇమామ్ ముద్దీన్ మైనార్టీ సంఘం నాయకులు. కూచిపూడి ఏసు కుమారు. క్రిస్టియన్ మైనార్టీ జేఏసీ నాయకులు. త్రిమూర్తి. సుధాకర్ పిఎన్ఎం జిల్లా నాయకులు. జయదేవ్ అబ్రహాం విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు. భావన పెళ్లి నరసయ్య. జాడి. మల్లయ్య కే.వి.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# కోల్ ఇండియా పరిధి లో కూడా గ్రాట్యుటీ గరిష్ట పరిమితిని 25 లక్షలకు పెంచాలి

మంచిర్యాల ,1,నవంబర్క్రైమ్ మిర్రర్ కోల్ ఇండియా పరిధి లో కూడా గ్రాట్యుటీ గరిష్ట పరిమితిని 25 లక్షలకు పెంచాలని ఆల్ ఇండియా మైన్ వర్కర్స్ యూనియన్ ( బిఎంఎస్) ప్రధాన కార్యదర్శి సుజిత్ సింగ్ డిమాండ్ చేశారు . ఈ మేరకు ప్రధాన కార్యదర్శి సుజిత్ సింగ్ కోల్ ఇండియా లిమిటెడ్ చైర్మన్ కం మేనేజింగ్ డైరెక్టర్ కు మెమోరాండం సమర్పించారు. ఇటీవల భారత ప్రభుత్వ రంగ సంస్థ స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కంపెనీ, సేల్ కంపెనీలో పనిచేస్తున్న అధికారులకు , అలాగే నాన్ ఆఫీసర్ రెగ్యులర్ ఉద్యోగుల గ్రాట్యుటీ మొత్తాన్ని 1, అక్టోబర్,2025 నుంచి 20 లక్షల నుంచి 25 లక్షలకు పెంచుతూ ఒక ఆర్డర్ లెటర్ జారీ చేసినట్లు ఆయన దృష్టికి తెచ్చారు. దాని ప్రకారం కోల్ ఇండియా లిమిటెడ్ కంపెనీ కూడా భారత ప్రభుత్వానికి చెందిన ప్రభుత్వ రంగ సంస్థ అని, ఈ సంస్థలో పనిచేస్తున్న బొగ్గు గనుల అధికారులు, ఉద్యోగులకు కూడా గ్రాట్యుటీ ని గరిష్ట పరిమితిని 20 నుంచి 25 లక్షలు పెంచాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. కావున స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ తరహాలో కోల్ ఇండియా లిమిటెడ్ కంపెనీ అన్ని అనుబంధ కంపెనీల పని చేస్తున్న రెగ్యులర్ ఉద్యోగుల గ్రాఫిటీ మొత్తాన్ని పెంచడానికి త్వరగా ఆర్డర్ లెటర్ జారీ చేయాలని ఈ సందర్భంగా కోల్ ఇండియా చైర్మన్ కోరారు. భారతీయ మాస్దూర్ సంఘ కు అనుబంధం గా ఉన్న ఆల్ ఇండియా మైండ్ వర్కర్స్ యూనియన్ గ్రాట్యుటీ గరిష్ట పరిమితిని పెంచాలని డిమాండ్ చేస్తూ కోల్ ఇండియా చైర్మన్ కం మేనేజింగ్ డైరెక్టర్ కు ఒక మెమొరాండం ను సమర్పించింది కోల్ ఇండియా లిమిటెడ్ కూడా భారత ప్రభుత్వానికి చెందిన ప్రభుత్వ రంగ సంస్థ అని మెమోరంలో పేర్కొన్నారు. అందువల్ల స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ అనుసరించి కోల్ ఇండియా లిమిటెడ్ దాని అనుబంధ సంస్థలైన బీసీసీఎల్, సీసీఎల్, డబ్ల్యు సిఎల్, ఎన్ సిసి ఎల్ రాష్ట్రాన్ని కేటాయించాలని ఆలిండియా మైండ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేస్తుందన్నారు ఉద్యోగుల ప్రయోజనాల దృష్ట్యాటూ మొత్తాన్ని పెంచుతూ యాజమాన్యం ఉత్తర్వులు జారేయాలి చేయాలని యూనియన్ కోల్ ఇండియా యజమాన్యాన్ని కోరింది. ఇది బొగ్గు గని కార్మికుల్లో కంపెనీ అభివృద్ధికి, ఉద్యోగులు శ్రద్ధగా పనిచేయడానికి ప్రోత్సహిస్తుందన్నారు. కోల్ ఇండియాలో పని చేస్తున్న దాదాపు 2 లక్షల 25వేల మందికి ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు .

# నేటి యువత దేశ భవిత



కాగజ్ నగర్ రూరల్: నవంబర్1 క్రైమ్ మిర్రర్ ప్రస్తుతం దేశ రాజకీయాలు ప్రజా ప్రయోజనాల దిశగా కాకుండా వ్యక్తిపూజ, ఉన్మాదం, విభజన, విధ్వంసం, అవినీతి వైపు దారితీస్తున్నాయని ఆర్టీఐ చట్టం ఎస్ఆర్పి %ద% మాస్టర్ ట్రైనర్ రాంటెంకి కృష్ణ అభిప్రాయపడ్డారు. దేశ నిర్మాణ రాజకీయాలు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. “మధ్యయుగాల రాజరిక భావాల రాజకీయాలు కొనసాగుతుండగా, మంచి సమాజ నిర్మాణానికి అవసరమైన మానవవాద రాజకీయాలు కనుమరుగై పోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించేది యువత మాత్రమే” అని ఆయన అన్నారు. కృష్ణ మాట్లాడుతూ, “మంచి సమాజం కోరే మానవవాదులు రాజకీయాలకు దూరంగా ఉంటే అవినీతి, అసమానతలు పెరుగుతాయి. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు రాజకీయాల్లో పాల్గొనడం అవసరం. రైతులు, విద్యార్థులు, యువజనులు, స్త్రీలు, కార్మికులు, పర్యావరణ ప్రేమికులు అందరూ రాజకీయాల నుండి దూరమైతే దేశ భవిష్యత్తు చీకటిలోకి జారిపోతుంది” అని హెచ్చరించారు. అంతేకాక, బుద్ధుడు, ఫూలే, మార్క్స్, పెరియార్, బాబాసాహెబ్ అంబేద్కర్‌ల భావజాలం స్ఫూర్తిగా తీసుకుని మానవవాద రాజకీయాలు బలపరచాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. “కుల, మతాల ఆధారిత రాజకీయాలు సమాజాన్ని విడదీస్తాయి. కానీ మానవవాదం మనల్ని ఏకం చేస్తుంది. అందువల్ల మంచి సమాజ నిర్మాణం కోసం, ప్రజాస్వామ్య బలపరిచే దిశగా యువత ముందుకు రావాలి” అని రాంటెంకి కృష్ణ పిలుపునిచ్చారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీలో పలువురు చేరిక

మంచిర్యాల ,1,నవంబర్ క్రైమ్ మిర్రర్ మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో మత్స్యకారుల సంఘం కమ్యూనిటీ భవనంలో దెబ్బేటి శంకర్ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో అన్ని వర్గాలకు సంబంధించిన వ్యక్తులు తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు .. వారికి జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు . పరాయి పార్టీ జెండాలను పక్కనబెట్టి, తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండాను గ్రామస్థాయిలో బలోపేతం చేసి రానున్న రోజుల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలో వచ్చేంతవరకు కృషి చేస్తామని చేరిన వారు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ధ్యక్షుడు మహేష్ వర్మ మాట్లాడుతూ, ప్రజలు చైతన్యం అయ్యారని, అగ్రవర్ణాల రాజకీయ పార్టీ నాయకుల మాటలు నమ్మే పరిస్థితి లేదని , తెలంగాణ రాజ్యాధికార పార్టీ, తీన్మార్ మల్లన్న తోనే మన రాజ్యాధికారం వస్తుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని , వచ్చేది బీసీల రాజ్యమే అని, 2028లో బీసీ ముఖ్యమంత్రి తీన్మార్ మల్లన్న అని స్పష్టం చేశారు.

